నవతరం
RNI NO. APTEL/2014/58326
తెలుగు దినపత్రిక

సంపుటి : -13 సంచిక : 71 ఎడిషన్ ఇన్‌ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి
శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాజమండ్రి
03-01-2026 శనివారం వెల : 1/- పేజీలు : 4



- జీతం చేతికొస్తే సీసా.. పిల్లల భవిష్యత్తుకు మూత!
- పండుగైనా, జీతమైనా, బాధైనా.. చివరికి చేరేది సీసా దగ్గరకే!
- ఒక్కరోజే రూ.7.05 కోట్లు - ఇది అభివృద్ధి గణాంకమా? సిగ్గుచేటా?
- ప్రభుత్వానికి ఆదాయం... కుటుంబాలకు వినాశనం!
- మద్యం మత్తులో జిల్లా.. లెక్కల్లో కోట్లు, జీవితాల్లో కన్నీళ్లు!
- తాగుడు ఇక వ్యసనం కాదు.. జిల్లాను మింగుతున్న సంస్కృతి!
- కోట్ల లెక్కల వెనుక కన్నీటి కుటుంబాలు!
- ఇప్పటికైనా మేల్కోకపోతే రేపటి చీకటికి మనమే కారణం!

# రూ. కోట్ల మద్యం...

# కన్నీళ్ల జిల్లాగా శ్రీకాకుళం!

(నవతరం ప్రతినిధి -శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా నేడు అభివృద్ధి గణాంకాలతో కాదు, మద్యం అమ్మకాల లెక్కలతో వార్తల్లో నిలుస్తోంది. ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతోందన్న పేరుతో, కుటుంబాల భవిష్యత్తు నిశ్శబ్దంగా కరిగిపోతోంది. జీతం చేతికొస్తే సీసా తెరుచుకుంటోంది... అదే సమయంలో పిల్లల చదువులు, కుటుంబాల శాంతి మూసుకుపోతున్న వాస్తవం జిల్లాను కన్నీళ్ల ప్రాంతంగా మారుస్తోంది.

## వ్యసనం కాదు...సామాజిక సంస్కృతి

ఈ జిల్లాలో మద్యం తాగుడు ఇక ఒక చెడు లఅలవాటు మాత్రమే కాదు. ఒకప్పుడు వ్యసనంగా మొదలైనది, నేడు నిశ్శబ్దంగా సామాజిక సంస్కృతిగా మారిపోయింది. పండుగ వచ్చినా మద్యం, కొత్త సంవత్సరం వచ్చినా మద్యం, జీతం చేతికొచ్చినా మద్యం, జీవితంలో ఏ చిన్న బాధ వచ్చినా మద్యం.. చివరకు ప్రతి సందరానీకీ పరిష్కారం సీసాలోనే ఉందన్న భ్రమలో సమాజం జీవిస్తోంది. డిసెంబర్ 30న ఒక్కరోజే జిల్లాలో రూ.7.05 కోట్ల మద్యం అమ్మకాలు జరగడం ఈ వాస్తవానికి అద్దం పడుతోంది. ఇది ఏదో ప్రత్యేక రోజు కాదు. సాధారణ రోజుల్లోనే ఈ స్థాయి విక్రయాలు జరుగుతున్నాయంటే, మనం ఏ దిశగా ప్రయాణిస్తున్నామన్న ప్రశ్న ప్రతి ఆలోచన గల పౌరుడిని వెంటాడాలి. ఇది గర్వంగా చెప్పుకునే సంఖ్యా? లేక తలదించుకోవాల్సిన గణాంకమా?

## లెక్కల్లో కోట్లు జీవితాల్లో ఖాళీ చేతులు

అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో రోజుకు సగటున రూ.18.59 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. అంటే ప్రతిరోజూ వేల కుటుంబాల ఆదాయం నిశ్శబ్దంగా మద్యం సీసాల్లోకి ప్రవహిస్తోంది. నెలకు లెక్కిస్తే కోట్ల రూపాయలు, ఏడాదికి లెక్కిస్తే అక్షరాలా రూ.98.52 కోట్లు. ఈ డబ్బు ప్రభుత్వ ఖజానా నుంచి కాదు సామాన్యుల జేబుల నుంచి, కుటుంబాల అవసరాల నుంచి, పిల్లల చదువుల నుంచి, రేపటి భవిష్యత్తు నుంచి. డిసెంబర్ 30 ఒక్కరోజే జిల్లాలో అమ్ముడుపోయిన మద్యం కేసులు 10,737. ఇందులో బీరు కేసులే 2,824. ఇవి కేవలం సంఖ్యలు కాదు. ఈ లెక్కల వెనుక వేల కుటుంబాల వేదనలు దాగి ఉన్నాయి.

## తాగేది ఒక్కడే... శిక్ష అనుభవించేది కుటుంబం


ప్రభుత్వానికి మద్యం ద్వారా ఆదాయం వస్తోందన్న వాదన నిజమే. కానీ ఆ ఆదాయం ధర కుటుంబాల విఛిన్నం, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక పతనం, సామాజిక అస్థిరత. మద్యం షాపుల ముందు క్యూ ఉంది..కానీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేవు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది. ఇళ్లలో మాత్రం శాంతి కనిపించదు. మద్యం తాగేవాడు ఒక్కడే నష్టపోతాడన్న భావన అత్యంత ప్రమాదకరం. తాగేవాడు ఒక్కరే కావచ్చు, కానీ శిక్ష అనుభవించేది మొత్తం కుటుంబం. తండ్రి సీసా తెరిస్తే, పిల్లల భవిష్యత్తు మూతపడుతోంది.

ఇప్పటికైనా సమాజం ఆలోచించాలి. ఇది ప్రభుత్వాల సమస్య మాత్రమే కాదు. ఇది ప్రజల బాధ్యత. ఈ రోజు మేల్కోకపోతే, రేపటి చీకటి భవిష్యత్తుకు మనమే కారణమవుతాం.

# లక్షలు వ్యయం...

## పోలీస్ స్టేషన్ భవనాలు నిరూపయోగం



- సర్వాంగ సుందరంగా మోడల్ పోలీస్ స్టేషన్
- మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభోత్సవం ఎప్పుడో...
- భవన నిర్మాణ పనులు పూర్తయ్యి రెండేళ్లు....
- ప్రారంభోత్సవానికి 13 నేలలు వాయిదా

2లో

- శ్రీకాకుళం రూరల్ మండలం అంపోలులో నాలుగవ విడత రీ సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.
- రైతుల మేలు కోసమే రీ సర్వే ఇందులో రాజకీయాలు లేవు.
- గతంలో సర్వేలు అంటే భయం వేసేది.. ఇప్పుడా ఇబ్బంది లేదు

# రైతుల మేలుకోసమే రీ సర్వే



(నవతరం-శ్రీకాకుళం)

కుటుంబంతో ఎలాంటి రక్త సంబంధాలు కొనసాగిస్తామో.. అలాంటి భంధమే భూములతో కూడా ఉంటుందని.. ఆ బంధాన్ని బలపరిచే భాద్యత కూటమి సర్కారు తీసుకుందని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ అన్నారు. గార మండలం అంపోలు గ్రామంలో జరిగిన రీ సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ తో కలసి పాల్గొన్నారు. సభా కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ర్యాలీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు.

సభలో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు 2026 సంవత్సరంలో కేంద్ర మంత్రి హెూదాలో తాను పాల్గొంటున్న తొలి అధికారిక కార్యక్రమం ఇది అని.. జిల్లాలో కీలకంగా ఉండే అంపోలులో ఇది జరగడం ఆనందంగా ఉందని చెబుతూ.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర మంత్రిగా గడచిన 18 నెలలు దేశమంతా క్షణం తీరిక లేని పర్యటనలు చేస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని స్పష్టం చేశారు.

ఎంతమంది ప్రజా ప్రతినిధులు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా అనేక భూ సమస్యలు ఇంకా ఉండనే ఉన్నాయని.. సమయం, ఖర్చులు, ప్రయాసలు పెరుగుతూ ఉన్నా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన చెందిన రామ్మోహన్ నాయుడు.. ఈ రీ భూ సర్వే ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవ్వాలని ఆకాంక్షించారు. గతంలో మాదిరిగా భూ సమస్యల పరిష్కారానికి ప్రజలు ప్రభుత్వం వద్దకు వెళ్ళే విధంగా కాకుండా.. ఈ సారి భిన్నంగా ప్రజల వద్దకే ప్రబుత్వం వచ్చే ఏర్పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేశారని.. ఈ గొప్ప ఆలోచనతో శతశాతం సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు ఆస్కారం లేదని తెలిపారు. జిల్లాను అభివృద్ధి చెయ్యాలని అధికార యంత్రాంగం శ్రమిస్తున్నా.. వారికి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు సవాల్ విసురుతున్నాయని స్పష్టం చేశారు. వాటిని త్వరితగతిన పరిష్కరించేలా స్థానిక ప్రజలు సైతం సహకారం అందించాలని తెలిపారు.

గత వైఎస్సార్సిపి ప్రభుత్వ హయాంలో భూ సర్వే పేరుతో అనేక తప్పులు జరిగాయని ఆరోపించారు. గతంలో ఆరు వందల గ్రామాల్లో రీ సర్వే జరిగితే.. ఎవరికీ సంబంధం లేకుండా వ్యవహారం జరిగిందని అన్నారు. భూమికి సంబంధించిన రైతుకు సమాచారం లేకుండా, ఊరికి సమాచారం లేకుండా.. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఇరవై రోజుల్లో హడావిడిగా చేసి అనేక తప్పులకు ఆస్కారం ఇచ్చారని అన్నారు. మొత్తంగా బలవంతంగా జరిగిన కార్యక్రమంగా గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే పేరు తెచ్చుకుందని ఆరోపించారు. అందరికీ కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టిన గత సర్వే నుండి ఉపశమనం అందిస్తూ.. 182 రోజుల వ్యవధితో సుదీర్ఘంగా చేపడుతున్న ఈ సర్వే రైతులకు ఉపశమనం అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో భూసర్వే అంటే భయం వేసేది అని, కాని ఈ సారి అందుకు భిన్నంగా ప్రతీ ఒక్కరి మాటకు విలువ ఇస్తూ.. -మిగతా 2లో

ఎడిటోరియల్

# ఏమున్నది

మహాకుంభమేళ తొక్కిసలాటలతో ప్రారంభమైన ఈ ఏడాది అనేక ప్రమాదాలకు 'కేంద్రం'గా నిలిచింది. ఎయిర్‌ఇండియా ప్రమాదం, పహల్గామ్ ఉగ్రదాడులు, ఇండిగో సంక్షోభం, రూపాయి పతనం, కార్మికుల జీవితాలకు మరణశాసనం రాసే లేబర్‌కోడ్స్, ఉపాధికి తూట్లునెత్తురోడిన అరణ్యాలుఇలా ఎన్నో ఈ ఏడాది మాయని గాయాలు. అన్నదాతల ఆత్మహత్యలు, గవర్నర్ల వివాదాలు, పేర్ల మార్పులుచివరకు యుద్ధ వాతావరణపు అలజడి ఇది 2025. ఇవి తప్ప దేశంలో చెప్పుకోవడానికి ఏమున్నది గర్వకారణం. కానీ, డిసెంబర్ 28న ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతూ మన ప్రధాని మన్‌కీ బాత్‌లో "2025లో దేశం ఎన్నో ఘనతలు సాధించింది. ఆటల్లో గెలిచాం.. అంతరిక్షంలో మెరిశాం. దేశ ప్రజల్లో వికసిత్ భారత్ స్ఫూర్తి రగిలింది. దాన్ని కొత్త ఏడాదిలోనూ కొనసాగించాలి" అని జాతికి పిలుపునిచ్చారు. భావోద్వేగ భాషకు, ఆవేశం ఉట్టిపడే హావభావాలకు పెట్టింది పేరు మన ప్రధాని సహజంగా గొంతు చించుకుని మాట్లాడే మోడీ 'మన్‌కీ బాత్' ప్రసంగాలలో మాత్రం చాలా మంద్రంగా మాట్లాడుతూ నాటకాన్ని రక్తి కట్టిస్తారు.తాజా మన్‌కీ బాత్‌లో "భారత పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని, ఆసియా కప్‌ను గెలిస్తేమహిళలు తొలిసారి ప్రపంచకప్ సాధిం చారు. మహిళల అంధుల జట్టు టీ-20 ప్రపంచ కప్‌ను గెల్చుకోని చరిత్ర సృష్టించారన్న" సంగతిని మాత్రమే గుర్తుచేశారు. కానీ, న్యాయం కోసం రోడ్డెక్కిన ఉన్నావ్ బాధితు రాలికి అండగా ఒక్కమాటా మాట్లాడలేదు. ప్రజలకు నిలదీయాలని ఉన్నా.. వారికెక్కడ అవకాశమిస్తారు. మీదంతా 'వన్ వే ట్రాఫిక్' విన్యాసం కదా! 'ఏడాది ఆరంభంలో ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని' పేర్కొన్న ప్రధాని ఆ కుంభమేళా మిగిల్చిన విషాదాన్ని మాత్రం మాట వరుసకైనా ప్రస్తావించలేదు. దేశంలో రోడ్లన్నీ 'రుధిరదారులు'గా మారుతూ వేలాది మందిని మృత్యుకుహరానికి చేస్తున్నాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఇవి కాక, ఈ ఏడాది తొక్కిసలాటలలో వందలాదిమంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.వాటి నివారణకు తీసుకున్న చర్యల గురించి మాట్లాడలేదు. సున్నితమైన విషయాలెన్నో మన్‌కీ బాత్‌లో ప్రస్తావించి భావోద్వేగం చెందే ప్రధాని క్రిస్మస్ పండుగ రోజు క్రైస్తవులపై జరిగిన దాడి పట్ల కనీసం విచారం కూడా వ్యక్తం చేయలేదు. మత ఘర్షణలు, దేశంలో విచక్షణారహిత ఎన్‌కౌంటర్లు, ఫెదరలిజం, సెక్యులరిజం, ప్రజాస్వామ్యం చివరకు రాజ్యాంగంపై కూడా దాడుల జరుగుతున్నా దేశాధినేత మౌనానికి కారణమేంటి? 'ఆత్మనిర్భరత స్ఫూర్తి సర్వత్రా విరాజిల్లుతోందని ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించామని' చెబుతున్న ప్రధాని 'అన్నమో రామచంద్ర' అంటున్న వారి గురించి ఒక్కమాట మాట్లాడరు. యూరియా అందక రైతులు పడ్డ కష్టాల గురించి కానీ, పొట్ట చేతపట్టుకుని అమెరికా పోయిన బడుగు జీవులను కరడుగట్టిన నేరస్తుల్లా చేతులు, కాళ్లకు సంకెళ్లతో సైనిక విమానాల్లో మూటల్లా కుక్కేసి అవమానకరంగా, అమానుషంగా తిప్పి పంపిన తీరునూ ప్రశ్నించలేదు. ట్రంప్ టారిఫ్ టెర్రరిజాన్ని ప్రకటించినా 'మేరా భారత్ మహాన్' అని ఉపన్యాసాలు దంచే మోడీ గొంతు కనీసం పెగల్లేదు. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరిస్తున్నామనే మోడీ ప్రచార రంగును 'రూపాయి' బయటపెట్టింది.జాతీయ భద్రత, క్రీడలు, సాంకేతిక ఆవిష్కరణలతో పాటు ప్రపంచంలోని అతిపెద్ద వేదికలపై ఈ ఏడాది భారతదేశం ప్రభావం స్పష్టంగా కనిపించిందని చెప్పుకొచ్చారు ప్రధాని. కానీ, అదే సందర్భంలో 'జాతీయ భద్రత' విషయంలో ట్రంప్ జోక్యాన్ని ఏ వేదికలపైనా ఆయన ఖండించలేదు. అంతే కాదు ప్రభుత్వ నియంత్రణ, జాతీయ భద్రత, ప్రజల జీవనహక్కు వంటి మౌలిక అంశాలను ప్రశ్నార్థకంగా మార్చే 'అణుశక్తి ప్రయివేటీకరణ బిల్లు'ను తీసుకురావడమంటే దేశభద్రతను పెట్టుబడికి అప్పగించడమే. శాస్త్ర సాంకేతికత, అంతరిక్ష రంగాల్లో మన దేశం ఈ ఏడాది భారీ ముందడుగని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి(ఐఎస్ఎస్) చేరుకున్న శుభాంశు శుక్లా రికార్డ్ గుర్తుచేశారు ప్రధాని. కానీ, మన దేశంలో శాస్త్రీయ ఆలోచనలను మాత్రం ఆయనెందుకో సహించలేరు.కానీ, ఈ దేశ ప్రజలు 'సర్' పేరుతో ఓటర్లను తొలగిస్తున్న దుర్మార్గాన్ని, ప్రజాస్వామ్యానికి మూలమైన ఎన్నికల కమిషన్ ను నిర్వీర్యం చేస్తున్న తీరును, 'ఓటుచోరీ'ని, 'ఆపరేషన్ సిందూర్' చుట్టూ అలుముకున్న రాజకీయాలను, కార్మికుల మెడపై వేలాడుతున్న '4 లేబర్ కోడ్స్'ను, కార్మికులను పొట్టన పెట్టుకున్న 'సిగాచి'ని తప్పకుండా గుర్తు పెట్టుకుంటారు. నిరుద్యోగ సేన పెరిగిపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ స్వాతంత్ర్యానికి గీటురాయి అన్న మాటెత్తితే దేశద్రోహులన్న ముద్ర పడిపోతోంది. ఎమర్జెన్సీ విధించకుండానే అంతకన్నా భయంకరమైన నిరంకుశత్వం కొనసాగుతోంది. మన రాజ్యాంగం సామాన్యుడిని దృష్టిలో ఉంచుకుని రాసింది. కానీ కాలదోషం పట్టిన భావజాలాన్ని పట్టుకు వేలాడుతున్న తిరోగాములు నిత్యం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూనే వున్నారు. ప్రజాస్వామ్య దేశంలో పాలకుల మనసులో మాటలు ప్రజలు వినడమే కాదు. ప్రజల మనసులో మాటలు కూడా పాలకులు వినగలగాలి.

# రైతుల మేలుకోసమే రీ సర్వే

మొదటిపేజీ తరువాయి

సమగ్రంగా సర్వే జరగనుందని స్పష్టం చేశారు. రైతుల మేలు కోసమే ఈ సర్వే జరుగుతుందని స్పష్టం చేసిన రామ్మోహన్ నాయుడు.. అందరూ సహకారం అందిస్తేనే ఫలితాలు అందుతాయని.. అలసత్వం చూపిస్తే.. భవిష్యత్ లో పెద్ద సమస్యలుగా మారుతాయని తెలిపారు.

భూసర్వే కోసం అధునాతన సాంకేతికతను వాడుతున్నామని, ప్రతీ అడుగులో సంబంధిత భూ యజమానికి పూర్తి సమాచారం అందిస్తూ సర్వే సాగుతుందని స్పష్టం చేశారు. నేడు జరుగుతున్న నాలుగవ విడత భూ సర్వే లో మొత్తంగా శ్రీకాకుళం జిల్లాలో రెండు వందల గ్రామాల్లో జరగనుందని, అన్ని చోట్ల విజయవంతంగా సాగాలని అన్నారు.

ఆస్తి ఒక పర్సనల్ సబ్జెక్ట్ అని అన్న రామ్మోహన్ నాయుడు.. గత ప్రభుత్వం అప్పట్లో ఇచ్చిన పాస్ బుక్కులలో అప్పటి ముఖ్యమంత్రి ఫోటో వేసుకున్నారని గుర్తు చేశారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం ఈ నిర?యాన్ని పూర్తిగా వ్యతరేకించామని.. ఆనాడు ఇచ్చిన హామీ ప్రకారమే నేడు.. ప్రభుత్వ రాజముద్రతో, యజమాని ఫోటోతో, పూర్తి హక్కులతో పాసుబుక్కులను అందిస్తున్నామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో 2,50,000 పాసుబుక్కుల పంపిణి జరుగుతుందని తెలిపారు. భూమితో చెలగాటం ఆడే ప్రభుత్వాలకు భవిష్యత్ ఉండదు అనేది గత సంఘటనలు స్పష్టం చేస్తున్నాయన్న రామ్మోహన్ నాయుడు.. ప్రజా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన తో ఈ కీలక సంస్కరణలను చేసినట్టు గుర్తు చేశారు.

ఈ 18 నెలలు నిద్ర లేకుండా చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నారని.. అన్నదాత సుఖీభవ పేరుతో తోడ్పాటు అందిస్తూనే.. ధాన్యం చెల్లింపులు సైతం త్వరితగతిన జరుపుతూ రైతులకు పూర్తి భరోసా అందిస్తున్నారని స్పష్టం చేశారు. తల్లికి వందనం, మూడు గ్యాస్ సిలెండర్లు, పెన్షన్లు, ఉచిత బస్సు%ాా% ఇలా ఇచ్చిన హామీలు అన్ని ప్రజలకు చేరువ చేస్తూ.. ప్రజా రంజక పాలన అందిస్తున్నామని తెలిపారు.

ఉద్యోగాలు రావాలంటే పరిశ్రమలు రావాలి అన్న రామ్మోహన్ నాయుడు.. ఇదే ఆలోచనతో గూగుల్ ను ఉత్తరాంధ్రకు చంద్రబాబు చేరువ చేసారని అన్నారు. ప్రపంచానికి అటువైపు ఉన్న గూగుల్ ను.. విశాఖకు చంద్రబాబు తీసుకువస్తే ప్రపంచమే నివ్వెరపోయిందని. లక్ష కోట్ల పెట్టుబడితో ఉత్తరాంధ్ర స్వరూపం మారిపోనుందని అన్నారు.

అదే అభివృద్ధికి కొనసాగింపుగా.. విశాఖకు అడుగు దూరంలో భోగాపురం విమానాశ్రయం మరో విప్లవం సృష్టిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దీనికి 2014,2015లలో భోగాపురం ఆలోచనకు చంద్రబాబు భీజం వేస్తే.. జగన్ ఇక్కడ కట్టకూడదు అంటూ మోకాలడ్డు వేశారని గుర్తు చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ప్లాన్ మార్చి మరింత ఆలస్యానికి కారణం అయ్యారని ఆరోపించారు. తాను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా భాద్యత తీసుకున్న తరువాత భోగాపురం విమానాశ్రయం విషయంలో మరింత వేగం పెంచి నేడు ప్రారంభోత్సవ స్థితికి తీసుకువచ్చామని స్పష్టం చేశారు. శ్రీకాకుళం కు గంట దూరం లో భోగాపురం విమానాశ్రయం వస్తోందని.. అనేక అనుబంధ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

అంపోలు గ్రామంలో ఆలయ భూముల సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేసిన రామ్మోహన్ నాయుడు.. కమిటీలు వేసి ముందుకు వెళ్ళాలని కలెక్టర్ కు సూచించారు. రెండున్నర కోట్ల అభివృద్ధి పనులు అంపోలులో జరగనున్నాయని తెలిపారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి త్రాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యు అధికారులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# లక్షలు వ్యయం... పోలీస్ స్టేషన్ భవనాలు నిరూపయోగం

**నవతరం -మందస**

మందస మోడల్ పోలీస్ స్టేషన్ సర్వంగ సుందరంగా అత్యధునిక టెక్నాలజీతో భవనాలును నిర్మించారు.భవనాలు నిరుపయోగంగా దర్శనం ఇస్తున్నాయి. మోడల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలు కోసం కోట్లది రూపాయలు వ్యయం చేసి నిర్మించినప్పటికి మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభోత్సవం కోసం ఎదురుచూస్తున్నాయి. మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలు అత్యాధునిక అన్ని హంగులతో భవన నిర్మాణాలు పూర్తి అయ్యి సుమారు రెండేళ్లు పూర్తి అవుతున్నప్పటికి భవనాలు ప్రారంభోత్సవానికి ఇంతవరకు నోచుకోవడం పట్ల ప్రజల్లో చర్చనీయాంశం గా మారింది.గత వైసిపి ప్రభుత్వం పాలనలో మోడల్ పోలీస్ స్టేషన్ కోసం నిధులు మంజూరు అయ్యాయి. భవనాలు నిర్మాణం పనులు కూడా పూర్తయ్యాయి.

మోడల్ పోలీస్ స్టేషన్ను భవనాలు ఎందుకు ప్రారంభించకుండా గాలికి వదిలేసారో అంతు పట్టని రహస్యం.మోడల్ పోలీస్ స్టేషన్ నూతన భవనాలు ప్రారంభోత్సవం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. మోడల్ పోలీస్ స్టేషన్ నూతన భవనాలు ప్రారంభోత్సవానికి ప్రభుత్వము ప్రజాప్రతినిధులు, అధికారులు ఆలస్యం ఎందుకు చేస్తున్నారని చొరవ చూపడం లేదని ప్రజలు అంటున్నారు.

మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభోత్సవం కోసం గత 13 నెలల నుంచి వాయిదాలు వాయిదాలే పడుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధి కారులు స్పందించి భవనాలు ప్రారంభోత్సవం కోసం తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కూటమి పాలన స్వర్ణయుగం



## జిల్లా నందమూరి బాలకృష్ణ మోక్షజ్ఞ ఫ్యాన్స్ అధ్యక్షుడు, జిల్లా ఎన్టీఆర్ మోక్షజ్ఞ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాదారపు వెంకటేష్

**నవతరం -శ్రీకాకుళం**

నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందని జిల్లా నందమూరి బాలకృష్ణ మోక్షజ్ఞ ఫ్యాన్స్ అధ్యక్షుడు, జిల్లా ఎన్టీఆర్ మోక్షజ్ఞ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాదారపు వెంకటేష్ పేర్కొన్నారు. స్థానికంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నవ్యాంధ్ర ప్రజలకు నూతన సంవత్సర కానుకగా నారా చంద్రబాబునాయుడి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కరెంట్ చార్జీల భారం పెంచకుండా, గత వైసీపీ ప్రభుత్వం వివిధ పేర్లతో రకరకాలుగా ప్రజలపై మోఎపిన రూ.4,497 కోట్ల 'ట్రూ అప్ చార్జీల భారం ప్రభుత్వమే భరిస్తూ రాష్ట్ర ప్రజల్లో వెలుగులు నింపి, సంక్రాంతి సంతోషాన్ని ముందుగానే తీసుకువచ్చిందన్నారు. దీంతో ప్రతీ విద్యుత్ వినియోగదారునికి లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారి తేజశ్రీ మెరుగైన వైద్యానికి ఆర్థిక సాయం

**నవతరం -పాలకొండ**



వారిది రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం. అలాంటి కుటుంబానికి అగ్ని ప్రమాదం రూపంలో ఊహించని ప్రమాదం ఎదురైంది. వివరాల్లోకి వెళితే... మన్యం జిల్లా పాలకొండ నగర పంచాయతీ పరిధి కొత్త వీధిలో నివాసముంటోన్న ఎనిమిదేళ్ల బాలిక రాయిబోయిన తేజశ్రీ ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైంది. తల్లి గృహిణి కాగా, తండ్రి దినసరి కూలిగా పనిచేస్తున్నారు. వీరిది నిరుపేద కుటుంబం కాగా.. అగ్ని ప్రమాదం రూపంలో పెద్ద కష్టం వచ్చి పడింది. ఈ ప్రమాదంలో పాప శరీరం తీవ్రంగా కాలిపోయింది. చిన్నారి ప్రస్తుతం రాగోలు జెమ్స్‌లో చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న వడ్డి ప్రవీణ్ తన మిత్రులు కుమిలి దిలీప్ కుమార్, కోట్ని సాయిప్రసాద్‌కి తెలియపరచగా, చలించిన వారు మిగిలిన మిత్రులకు తెలియచేసి పాప చికిత్స నిమిత్తం నగదు సేకరించారు. ఇలా సేకరించిన నగదు రూ. 10వేలను చిన్నారి తేజశ్రీ చికిత్స నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సేవా కార్యక్రమం లో వడ్డి ప్రవీణ్, బరాటం మాధవరావు, కుమిలి దిలీప్ కుమార్, రావాడ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ, ఎంతో ఇచ్చిన ఈ సమాజానికి, ప్రతి ఒక్కరూ తిరిగి ఎంతో కొంత ఇవ్వాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా, ఈ సేవా కార్యక్రమానికి వెన్నెముకగా నిలిచిన కోట్ని సాయి ప్రసాద్‌ను మిత్రులందరూ అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, పాప కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం చేసిన మిత్ర బృందాన్ని అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరూ వారికి తోచిన సాయం ఈ పాపకు అందజేయాలని కోరారు.

# ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలు


## పంపిణీ చేసిన ఎమ్మెల్యే బగ్గు



**నవతరం-పోలాకి**

మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం నూతనంగా జారీచేసిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కూటమి నాయకులు,అధికారులతో కలిసి శుక్రవారం అందజేశారు. మండలంలోని కొల్లివలస గ్రామంలో ఏర్పాటుచేసిన పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఫొటోలతో జారీ చేసిన పాసుపుస్తకాల్లో తప్పిదాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు అన్ని ఇబ్బందులను అధిగమించి జగన్ బొమ్మ స్థానంలో ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్ తో కూడిన పాస్‌బుక్‌లను రైతులకు నేడు అందజేస్తున్నామన్నారు. ఈనెల 9 వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,688 గ్రామాల్లో రీ సర్వే చేసిన కూటమి ప్రభుత్వం వెబ్ ల్యాండ్‌లోని వివరాలతో 21.80 లక్షల పాస్ పుస్తకాలు ముద్రించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పీఏసీస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, మాజీ సర్పంచ్‌లు ప్రగడ సూరిబాబు , చిట్టి సింహాచలం, భైరి సుందరరావు, సాధు రాజన్నాయుడు, తహసీల్దార్, ఎంపీడీవో, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# విజయవాడ కృష్ణానది తీరంలో.... పానకం తాగే ఆంజనేయ స్వామి ఆలయం



విజయవాడలోని సీతానగరం ఆంజనేయస్వామి ఆలయం కృషా?నది ఒడ్డున ఉన్న ఒక పురాతన స్వయంభు క్షేత్రం. ఇక్కడ హనుమంతుడు స్వయంభుగా వెలిశాడు సీతారాములతో ఈ ప్రదేశానికి సంబంధం ఉందని ఈ హనుమంతుడికి పానకం అంటే ఎంతో ప్రీతీ అని స్థలపురాణం చెబుతుంది. కృషా?నది తీరంలో ఉన్న ఈ ఆలయం ఒక ఆధ్యాత్మికంగా ముఖ్యమైన ప్రదేశం. ఈ ఆలయం యొక్క ఖచ్చితమైన నిర్మాణ కాలం స్థాపించినవారు వంటి వివరాలు అందుబాటులో లేనప్పటికీ ,ఇది చాలా కాలం నుండి ఉన్న ఒక పురాతన ఆలయం అని, ప్రముఖ హనుమాన్ క్షేత్రాలలో ఇది ఒకటిగా పరిగణించబడుతుంది. సీతానగరం ఆంజనేయస్వామి ఆలయం ఒక శక్తివంతమైన స్వయంభు క్షేత్రం. ఇది తన విశిష్టత పానకం సమర్పణతో భక్తులను ఆకర్షిస్తుంది.

మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహ స్వామికి పానకం అంటే ప్రీతికరం , ఇదే విధంగా హనుమంతుడు పానకం త్రాగే ఆలయం సీతానగరంలోనే ఉన్నది. ఈ ఆలయం హనుమంతుడు ఆవిరవేంచిన విశిష్టమైన క్షేత్రాలలో ఒకటిగా అలరారుతోంది. ఈ ఆలయంలో హనుమంతుడు స్వయంభూవుగా ఆవిరవేంచాడు. సీతారాములకి ఈ ప్రదేశానికి ఏదో సంబంధం ఉంటుందని అందువల్లనే హనుమంతుడు ఇక్కడ స్వయంభుగా ఆవిరవేంచాడనే స్థానికులు చెబుతారు. భక్తులు తమ కోరికలు నెరవేరితే స్వామివారికి పాలకం సమర్పిస్తామని మొక్కుకుంటూ ఉంటారు అలా కోరికలు నెరవేరిన తర్వాత స్వామివారికి శంఖముతో పానకం సమర్పిస్తూ ఉంటారు. శంఖంతో స్వామివారికి పానకం సమర్పించిన ప్రతిసారి అందులో సగం పానకాన్ని మాత్రమే స్వామి స్వీకరిస్తూ ఉండటం విశేషం. అలా స్వామి వారు వదిలి పానకాన్ని భక్తులు తీర్థంగా స్వీకరిస్తూ ఉంటారు. ఈ క్షేత్రములో హనుమంతుడిని దర్శించడం వల్ల గ్రహ సంబంధమైన పీడలు అనారోగ్యం వలన కలిగే బాధలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తుంటారు. విశేషమైన పర్వదినాల్లో ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది.



" కావ్యసుధ "
'వాఙ్మయ భూషణ'
" సాహితీ శిరోమణి "
" కవన సాగర "
'ఆధ్యాత్మిక సాహిత్య సామ్రాట్'
" ఆధ్యాత్మిక సాహితీ వ్యాస భూషణ్ "
9247313488 :
హయత్ నగర్ :
హైదరాబాదు

# అచ్చెన్నకు శుభాకాంక్షలు తెలిపిన కలిశెట్టి, చౌదరి, డోల కుటుంబానికి పరామర్శ

**నవతరం-శ్రీకాకుళం**

రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు, ఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అచ్చెన్నాయుడు హయాంలో జిల్లా సమగ్రాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. నిమ్మాడలోని అచ్చెన్న క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కలుసుకున్న అనంతరం కలిశెట్టి, చౌదరి డోల గ్రామంలో డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్ కుటుంబాన్ని పరామర్శించారు. డోల జగన్ తల్లి దివంగత మాజీ ఎమ్మెల్యే డోల సీతారాములునాయుడు సతీమణి డోల విశాలాక్షి ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. అప్పలనాయుడు,



పురుషోత్తంనాయుడుతో పాటు పరామర్శించిన వారిలో బిహెచ్ఆర్‌సి జిల్లా అధ్యక్షుడు రౌతు సూర్యనారాయణ, రంగస్థలం సర్పంచ్ బానోజీ రావు ఉన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ పేపర్ల పంపిణీ

**నవతరం-మందస**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ పేపర్లను పంపిణీ చేస్తున్నట్లు ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు తెలిపారు. యుటిఎఫ్ పూర్వపు జిల్లా కార్యదర్శి గున్న రమేష్ మాట్లాడుతూ యుటిఎఫ్ ప్రచురణల విభాగం ఆధ్వర్యంలో నిషా?తులైన సీనియర్ ఉపాధ్యాయులు చేత తయారు చేయబడిన యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శుక్రవారం, అంబుగాం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 34 మోడల్ టెస్ట్ పేపర్లను స్వర్గీయ గున్న మాధవరావు గారి జ్ఞాపకార్థం శివ బాలాజీ క్యాజు ఇండస్ట్రీస్ యజమాని గున్న తిరుపతిరావు అందజేశారని తెలిపారు. ప్రతీ సబ్జెక్టులో 4 మోడల్ పేపర్లు చొప్పున ఉంటాయని, వీటిని బాగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చునని, శతశాతం ఉత్తీరతకు ఎంతగానో సహాయ పడతాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.సీతమ్మ, యుటిఎఫ్ మండల అధ్యక్షులు జన్ని.సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్.కోదండరాం, కొల్లి.ధనరాజ్, ఎస్. భాస్కరరావు, ఎస్. కిరణ్ కుమార్, టి.దీనబంధు, కె.మాలతీలత, డి.ప్రమీల తదితరులు పాల్గొని పుస్తక దాత గున్న తిరుపతిరావు కి అభినందనలు తెలియజేశారు.




# వంగ మార్కు ఫస్ట్ లుక్ ఇది

దర్శకుడు సందీప్ రెడ్డి వంగాకు తనకంటూ ఓ మార్క్ ఉంది. స్పిరిట్ ఫస్ట్ లుక్ పోస్టర్ లో అది స్పష్టంగా కనిపించింది. ప్రభాస్ ను తన మార్క్ హీరోగా ప్రజెంట్ చేయడంలో పూర్తిగా సక్సెస్ అయ్యాడు వంగ.ప్రభాస్ పుట్టినరోజుకు ఆడియో టీజర్ విడుదల చేసిన ఈ డైరక్టర్, న్యూ ఇయర్ కానుకగా స్పిరిట్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశాడు. ఒంటి నిండా బ్యాండేజీలతో చేతిలో మద్యం గ్లాస్ తో, నోట్లో సిగరెట్ తో, జులపాల జుట్టుతో.. మరీ ముఖ్యంగా షర్ట్ లేకుండా ప్రభాస్ డాషింగ్ లుక్ లో కనిపిస్తున్నాడు.ఒంటి నిండా గాయాలున్నప్పటికీ హీరో తన యాటిట్యూడ్ ను కోల్పోవడం లేదనే సందేశాన్ని ఈ పోస్టర్ తో చూపించాడు వంగ.పోస్టర్ లో త్రిప్తి దిమ్రి కూడా ఉంది. ఆమె వైద్యురాలిగా కనిపించబోతోందనే టాక్ చాన్నాళ్లుగా నడుస్తోంది. అప్పట్లో వచ్చిన లీకులు ఇప్పుడు నిజమయ్యేలా ఉన్నాయి. ప్రభాస్ కు వైద్యం చేసే డాక్టర్ గా, చీరకట్టులో ఆమె పాత్ర దాదాపు అలానే ఉంది.ఇప్పటికే స్పిరిట్ పై భారీ అంచనాలున్నాయి. తాజాగా రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆ అంచనాల్ని మరింత పెంచేసింది. వంగాకు చెందిన భద్రకాళి పిక్చర్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ లోనే బిజీగా ఉన్నాడు ప్రభాస్. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం బ్రేక్ కూడా తీసుకోకుండా పనిచేస్తున్నాడు.

# రాజుగారి కోసం రాశీఖన్నా ఐటమ్ సాంగ్

నవీన్ పోలిశెట్టి లేటెస్ట్ సినిమా అనగనగా ఒక రాజు. సంక్రాంతికి వస్తున్న ఈ సినిమాకు ఓ ఐటమ్ సాంగ్ ను జోడించారు. ఇప్పుడు ఈ అయిటమ్ సాంగ్ ను చిత్రీకరించాల్సి వుంది. ఎవరు..ఎవరు అని వెదికి వెదికి రాశీఖన్నాను ఫైనల్ చేసారు. ముందుగా చాలా పేర్లు అనుకున్నారు. వాటిలో భాగ్యశ్రీ బోర్సే పేరు కూడా వుంది. అలాగే బాలీవుడ్ నటి పేరు కూడా పరిశీలించారు.చివరకు రాశీఖన్నా పేరు ఫైనల్ చేసారు. ఒకటి రెండు రోజుల్లో ఈ పాట చిత్రీకరణ జరుగుతుంది. రాశీఖన్నా ఐటమ్ సాంగ్ చేయడం చాలా రేర్. ఈ మధ్యనే తెలుసుకదా సినిమాలో సిద్దు జొన్నలగడ్డ సరసన హీరోయిన్ గా కనిపించింది రాశీ. పండగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ స్పెషల్ నే.రాజాసాబ్ లో హీరో.. హీరోయిన్లతో ఓ పాట వుంది. శంకరవరప్రసాద్ లో ఇద్దరు హీరోల స్పెషల్ సాంగ్ వుంది. భక్త మహాశయులకు సినిమాలో ఇద్దరు హీరోయిన్లతో రవితేజ స్పెషల్ సాంగ్ వుంది.సంక్రాంతికి ఆంధ్రలో మాస్ సినిమాలు, మాస్ ఎలిమెంట్లు, మాస్ ఎంటర్‌టైనర్లు బాగా పే చేస్తాయి అని సినిమా జనాల నమ్మకం. ఈసారి వస్తున్న సినిమాలు అన్నీ ఇలాంటి జానర్ కు చెందినవి కావడం విశేషం.



# ప్రపంచ తెలుగు మహాసభలకు వావిలపల్లికి ఆహ్వానం

**నవతరం-పొందూరు**



ఈనెల 3,4,5, తేదీలలో అమరావతిలో నిర్వహించబోయే మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రముఖ కవి,రచయిత పొందూరుకు చెందిన వావిలిపల్లి రాజారావు కు ఆహ్వానం వచ్చింది. ఈ మేరకు ఆంధ్రసారస్వతపరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆయనకు సమాచారం పంపారు. రాజారావు ఎన్నో కవితలు, కథలు, వ్యాసాలు రాశారు. మహెూన్నత శిఖరాలు (శతాధిక కవితా మాలిక), నా దేశం( శతాధిక కవితా మాలిక), వికసిత విశ్వంభర( శతాధిక కవితా మాలిక), ఎందరో మహానుభావులు( వ్యాస సంపుటి) వంటి గ్రంధాలు రాసి ప్రచురితం చేసిరి. ఆయనకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ఏ.పీ.జే.అబ్దుల్ కలాం జాతీయ అవార్డులు ప్రధానం చేసితిరి.

# పొగ తాగితే జేబు కాలుతుంది

### టుబాకో కంట్రోల్ "హీరో" మాచన రఘునందన్



పొగ తాగితే కేన్సర్ ,టిబి వస్తాయి అనే భయం కంటే,జేబు కాలడం ఖాయం అని.. సిగరెట్, బీడీ,పాన్ మసాలాల ల పై సుంకం పెంపు పట్ల టుబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్ లో మాట్లాడుతూ..పొగాకు నియంత్రణ అనేది , తంబాకు ఉత్పత్తుల వినియోగం తగ్గితేనే సాధ్యం అని రఘునందన్ అన్నారు. ఆ దిశ గా.. అంటే పొగాకు ఉత్పత్తుల ధరలు అధికం కావడం వాంఛనీయ పరిణామం అని రఘునందన్ అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిరయం వెనక..ఏళ్లుగా పొగాకు నియంత్రణ కోసం చేపట్టాల్సిన పలు చర్యలు అని పదేపదే కేంద్ర ప్రభుత్వం కు చేసిన సూచన తో పాటు విజ్ఞప్తి వల్లే సాధ్యం అయ్యిందని రఘునందన్ అన్నారు. ఈ పరిణామం తో..జన బాహుళ్యం పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని రఘునందన్ ఆశాభావం వ్యక్తం చేశారు. "ఆరోగ్య భారత్ సాధన దిశగా..పొగాకు ఉత్పత్తుల విక్రయాల పై సుంకం అధికం చేయడం వల్ల సిగరెట్ రూ 70 అవుతుందని,ఇది దమ్ము కొట్టే వారికి "ఇంత పెట్టడం అవసరమా?!" అనే ఆలోచన కలిగించడం ఖాయం అని మాచన రఘునందన్ అభిప్రాయపడ్డారు.

# రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

### ఇది చంద్రబాబు పారదర్శక పాలనకు నిలువెత్తు సాక్ష్యం - ఎమ్మెల్యే ఎన్ఈఆర్



**నవతరం-రణస్థలం**

ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం వల్లభరావుపేటలో రెవెన్యూ శాఖ ఏర్పాటుచేసిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎచ్చెర్ల శాసనసభ్యుడు నడుకుదుటి ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అధికారిక ప్రభుత్వ రాజముద్ర, ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా కొత్త పాసు పుస్తకాలను ప్రభుత్వం అందజేస్తోందని, గ్రామసభల ద్వారా ఈ ప్రక్రియ జరగడంతో సామాన్యులకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, తమ గ్రామంలోనే సమస్యలను పరిష్కరించుకునే వీలు కలుగుతుందన్నారు. భూ రికార్డుల ఆధునికీకరణలో ఈ అడుగు కీలకమైన మార్పు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పిసిని జగన్నాధంనాయుడు, మండపాక కనకారావు, ఎంపీటీసీలు దన్నాన వంశీ, సూరాడ రాముడు, పిసిని అసిరినాయుడు, పైడి అప్పడు దొర, రెడ్డి కోటేశ్వరరావు, వద్దాది శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ అనంత్ మహంతి, పీఏసీఎస్ డైరెక్టర్ దన్నాన రవీంద్ర, స్థానిక నాయకులు బొంతు రమణ, గురాన రామారావు, బొంతు ఆనంద్, తహసీల్దార్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య గురువులకు ఘన సత్కారం



**నవతరం-శ్రీకాకుళం**

గత విద్యా సంవత్సరం 2024-2025 పదవ తరగతి పరీక్షా ఫలితాలలో597 మార్కులతో చి.బోయిన శ్రావణ జ్యోతి శ్రీకాకుళం జిల్లాలో ప్రథమ స్థానం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీచైతన్య విద్యాసంస్థలలో తృతీయ స్థానాన్ని కైవశం చేసుకొన్నది. రాష్ట్ర ప్రభుత్వం మండలానికి అందించే ఆరు షైనింగ్ స్టార్ అవార్డులలో ఐదు అవార్డులు సొంతం చేసుకొన్నారు.

ఈ ఘన విజయానికి మూల కారకులైన స్థానిక మహాలక్ష్మీనగర్ కాలనీలో నెలకొని ఉన్న శ్రీచైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులందరికీ శ్రీచైతన్య పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉత్తరాంధ్ర జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఎ.జి.ఎం ఎం.వి.సురేష్ చేతుల మీదుగా శాలువ ,మొమెంటోతో ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ ఏడాది పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గత ఏడాది ఫలితాలు వివరించి వారిలో ప్రోత్సాహాన్ని, సూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా శ్రీచైతన్య పాఠశాలల రీజియన్ ఇంచార్జి ఎస్.రామినాయుడు విద్యార్థులను ఉద్దేశిస్తూ, "శ్రీచైతన్య కరికులం, మేనేజ్మెంట్ ప్రోత్సాహం, విద్యార్థుల నిరంతర సాధన, ఉపాధ్యాయుల నిరంతర కృషి, తల్లిదండ్రుల తోడ్పాటు వల్లనే ఇది సాధ్యమైందని, విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలను గూర్చి కొనియాడారు. కో ఆర్డినేటర్ ఎ.బాలరాజు విద్యార్థులను ఉద్దేశిస్తూ, "శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రణాళికా విధానం, వారు రూపొందించిన మెటీరియల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల అంకితభావం, తల్లిదండ్రుల తోడ్పాటు వల్లనే ఇది సుగమ సాధ్యమైందని" ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రాంప్రసాద్ మరియు బి. శ్రీనివాస రావు, జోనల్ డీన్ పి.మోహన్ బాబు, పాఠశాల అకడమిక్ డీన్ పి. కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.లోకనాథ రావు,ఐ.పి.ఎల్. ఇంచార్జీలు ఎ.హరి ప్రసాద్, బి.జనార్ధన్, సి అండ్ ఎం బ్యాచ్ ఇంచార్జి టి.రామ్మోహన్, సివిల్స్ బ్యాచ్ ఇంచార్జి కె.ఉత్తమ కుమార్, ప్రైమరీ కో ఆర్డినేటర్ కె.అప్పారావు, ప్రైమరీ ఇంచార్జి కె.స్వప్న. ఎ. ఒ. పి.శ్రీనివాస్, ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆద్యంతంతం విజయవంతం చేసారు.

# ఐతం అధ్యాపకురాలు గౌతమ్ శ్రీ కు డాక్టరేట్

### డైరెక్టర్ ప్రో. వి వి నాగేశ్వరరావు



**నవతరం టెక్కలి**

స్థానిక టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగ పరిధిలోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో రసాయన శాస్త్ర అధ్యాపకురాలుగా బోధనావిధులు నిర్వహిస్తున్న డా. సత్తారు గౌతంశ్రీకి విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయం డాక్టరేట్ (పీహెచ్డీ) పట్టా ప్రదానం చేసినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరావు తెలిపారు. డా. జయరావ్ పరిశోధన మార్గదర్శకత్వంలో రసాయన శాస్త్ర విభాగంలో లోహాలు (ఇనుము, కోబాల్ట్, జిర్కోనియం) మిశ్రమం ద్వారా జింక్ ఆక్సైడ్లో దృశ్య కాంతి క్రియాశీలత పెంపొందించడం , రంగుల వ్యర్థాల విఛిన్నం మరియు బ్యాక్టీరియా నిరోధక సామర్థ్యంపై అధ్యయనం

అనే అంశంపై డా. గౌతంశ్రీ పరిశోధన నిర్వహించినట్లు ఆయన వివరించారు.

ఈ పరిశోధన ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణకు దోహదపడే విధంగా రంగుల వ్యర్థాల శుద్ధి, బ్యాక్టీరియా నియంత్రణకు ఉపయోగపడే నూతన శాస్త్రీయ మార్గాలు విశ్లేషించబడ్డాయని తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలు పర్యావరణ పరిరక్షణతో పాటు వైద్య, పారిశ్రామిక రంగాలకు కూడా ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సందరరేగా డా. గౌతంశ్రీని కళాశాల డైరెక్టర్తో పాటు ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్. శ్రీనివాసరావు, హెచ్ఓడీలు డా. రత్నమణి, డా. రమణయ్య, తోటి బోధన మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు.

# గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం



**నవతరం-పలాస**

గిరిజన గ్రామాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసమే గిరిజన దర్బారును ప్రభుత్వం ఐటిడిఏ సంస్థ ద్వారా నిర్వహిస్తుందని పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు మందస మండల పరిషత్ సమావేశపు భవనంలో శుక్రవారం సీతంపేట ఐ టి డి ఎ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన గిరిజన దర్బార్కు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ దర్బారులో గిరిజనులు గిరిజనేతరులు అందజేసిన వినతి పత్రాలను ఎమ్మెల్యే గౌతు శిరీష ఐ టి డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి చిన్న బాబు అందుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ డొక్కారి దానయ్య తోపాటు గిరిజన సంక్షేమ శాఖ డిడి యం అన్నదొర పలాస ఆర్డిఓ జి వెంకటేష్ ఎంపీడీవో వై వెంకటరమణ తాసిల్దార్ మిస్కా శ్రీకాంత్ ఏ టి డబ్ల్యూ ఓ ఎం మల్లికార్జున రావు ఎలక్ట్రికల్ ఈ ఈ యజ్ఞేశ్వర రావు ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు కాగా ఈ గిరిజన దర్బారును ఐటిడిఏ పిఓ నిర్వహించాల్సి ఉండగా పిఓ అనివార్య కారణాలు వల్ల ఆయన పర్యటన రద్దు అయింది పిఒ రాకపోవడంతో గిరిజనులు నిరాశ చెందారు.

# అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి

**నవతరం-పలాస**

గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు బాలింతలు గర్భిణీలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతులుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో 34 మంది మినీ అంగన్వాడి కార్యకర్తలకు పదోన్నతి నియామాకపు పత్రాలు అందించారు ఈ సందరరేగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ మందస మండలంలోని 34 మినీ అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం పదోన్నతి కల్పించిందని అన్నారు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు సేవా భావంతో పనిచేసేందుకు కార్యకర్తలు సూపర్వైజర్లు పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి అరుణ సూపర్వైజర్లు సిహెచ్ వి రామలక్ష్మి పి జయలక్ష్మి జే జయలక్ష్మి తోపాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు



Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Kranthi Publications, D.No.2-504/1, **Aditya Nagar** Colony, **Arasavilli,** Srikakulam,Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, **Published at :** Kranthi Publications, D.No.2-504/1, Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 8340844777**